మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com    epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 129 | 05 ఆదివారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




## రూ.225 కోట్ల వ్యయంతో
# ఆలయ అభివృద్ధి

### • బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే


- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు - 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్4 (నేషనలిస్ట్ వాయిస్)**

బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు.

## అమరావతి నిర్మాణంలో జాప్యం
# సహించను

- చకచకా పనులు సాగి తీరాల్సిందే
- అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
- అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే
- నిర్మాణ పనులపై సమీక్షలో సిఎం చంద్రబాబు



**అమరావతి,ఏప్రిల్4 (నేషనలిస్ట్ వాయిస్)**

రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు.

## దక్షిణాది రాష్ట్రాలకు
# అన్యాయం జరగదు

- సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు
- కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



**తిరువనంతపురం,ఏప్రిల్4 (నేషనలిస్ట్ వాయిస్)**

జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు.తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి.

## హింసను ప్రోత్సహిస్తే సహించేది లేదు

బాల్క సుమన్‌కు మంత్రి వివేక్ హెచ్చరిక

**మంచిర్యాల,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

ఖబడ్దార్ బాల్క సుమన్.. చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు. హింసను ప్రోత్సాహించే ఎవరిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం (ఏప్రిల్ 4) జరిగిన క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై మంత్రి వివేక్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెన్నూరు నియోజకవర్గంలో ఈ సారి ప్రజాస్వామ్య పద్ధతిలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికే అందుకు నిదర్శమని పేర్కొన్నారు. మొదటి నుంచి ఎన్నికలు సజావుగా సాగేందుకు మేం సహకరించామని.. కానీ బాల్క సుమన్, బీఆర్ఎస్ లీడర్లు రాజకీయ లబ్ది కోసం

## తెలంగాణ సంపద
# కొల్లగొడుతున్న రేవంత్

- కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు
- బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు



**వరంగల్,ఏప్రిల్4 (నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు- 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు.రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు.

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్

అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక



**హైదరాబాద్,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్‌ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని సీపీ తెలిపారు. సీఈఓ లేదా సీఎఫ్‌ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు.

## 210 పరుగుల చేసిన రాజస్థాన్

ఆర్థ సెంచరీలు చేసిన జైస్వాల్, జురెల్




**న్యూఢిల్లీ,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ తో జరుగుతున్ పోరులో రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 210 పరుగులు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న రాజస్థాన్ కి అద్భుతమైన ఆరంభం లభించింది. ధ్రువ్ జురెల్ అద్భుతమైన అర్థ శతకంతో చేయగా, ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ (55) హాఫ్ సెంచరీతో చెలరేగగా, వైభవ్ సూర్యవంశీ మెరుపు బ్యాటింగ్ తో గుజరాత్ బౌలర్లకు ముచ్చెమటలు పట్టించారు. అనంతరం జైస్వాల్ సూర్యవంశీ మధ్య నెలకొన్న 70 పరుగుల భాగస్వామ్యాన్ని గుజరాత్ కెప్టెన్ రషీద్ ఖాన్ బ్రేక్ చేశాడు. రషీద్ బౌలింగ్(6.2)లో ÷-లగెన్ ఫిలిప్స్ కి క్యాచ్ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ (18 బంతుల్లో 5 ఫోర్లు ఒక సిక్సుతో 31 పరుగులు) పెవిలియన్ కి వెళ్లిపోయాడు. అనంతరం జురెల్ తో కలిసి ఇన్నింగ్స్ ముందుకు నడిపిస్తున్న క్రమంలో జైస్వాల్ (36 బంతుల్లో 6 ఫోర్లు 3 సిక్సులతో 55 పరుగులు) తన అర్థ శతకం పూర్తి చేసుకున్న తర్వాత కగిసో రబాడా బౌలింగ్ లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు.

## అమిత్ షా పర్యటనలో ఘర్షణ

- సీరియస్‌గా తీసుకున్న ఇసి - డిసిపి సహా ముగ్గురి సస్పెన్షన్




**న్యూఢిల్లీ,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 2న మంత్రి అమిత్ షా బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. అయితే, ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్దార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపించింది.పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం.

# సంపాదకీయం

## గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !

రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఏపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రమాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్వయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి సృాద్యం కాగలదు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

### సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు

### కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



**తిరువనంతపురం,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్టాల్లో( మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతా యన్నారు. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన పోలీసులు

### కుట్రదారులు నలుగురి అరెస్ట్

**న్యూఢిల్లీ,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లోవత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాఎ÷-లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ఎ÷-లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై వివిధ చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారని పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ఎ÷-లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

# మహారాష్ట్రను కుదిపేస్తున్న 'కెప్టెన్ బాబా'..

## వందల కోట్ల ఆస్తులు, 150 మంది బాధితులు?

మహారాష్ట్రలో 'కెప్టెన్ బాబా'గా పేరొందిన దొంగస్వామి అశోక్ కారత్ అకృత్యాలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జ్యోతిష్యం, పూజల పేరుతో మహిళలపై లైంగిక దాడులకు పాల్పడటం, భక్తులను మోసగించి వందల కోట్లు కూడబెట్టడం వంటి తీవ్ర ఆరోపణలతో అరెస్టయిన అతడిని, నాసిక్ కోర్టు ఏప్రిల్ 14 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది .కుటుంబ సమస్యలతో తన వద్దకు వచ్చే మహిళలకు తీర్థం పేరుతో మత్తుమందు ఇచ్చి, వారు స్పృహ కోల్పోయాక అత్యాచారం చేసేవాడని బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, పనికిరాని చింతగింజలను మంత్రించిన రాళ్లుగా నమ్మించి కిలోకు లక్ష రూపాయలకు, సాధారణ తేనెను పవిత్రమైనదిగా చెప్పి కిలోకు రూ.9 లక్షలకు విక్రయించేవాడు. భక్తులను నమ్మించేందుకు 20 అడుగుల రిమోట్ కంట్రోల్ పామును కూడా ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది.ఈ కేసు తీవ్రత దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు అశోక్ కారత్‌పై 8 అత్యాచారం కేసులు, 2 మోసం కేసులు సహా మొత్తం 10 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సిట్ ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్‌కు 150కి పైగా ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆయన కార్యాలయం నుంచి 58 అభ్యంతరకర వీడియోలు ఉన్న పెన్ డ్రైవ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ వ్యవహారంలో అశోక్ కారత్‌తో సంబంధాలున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రూపాలీ చకాన్‌కర్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ కుంభకోణం అమెరికాలోని 'ఎప్‌స్టీన్ ఫైల్స్' కన్నా దారుణమైందని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ కేసులో నిందితురాలిగా ఉన్న అశోక్ కారత్ భార్య కల్పన పరారీలో ఉండటంతో పోలీసులు ఆమె కోసం గాలిస్తున్నారు. పదో తరగతి ఫెయిలైన అశోక్ కారత్, మర్చంట్ నేవీలో పనిచేశానని చెప్పుకుంటూ 'కెప్టెన్ బాబా'గా పేరు తెచ్చుకున్నాడు. అతని వద్ద పనిచేసిన ఓ ఉద్యోగి రహస్యంగా కెమెరా పెట్టి వీడియోలు తీయడంతో ఈ దారుణాలు వెలుగులోకి వచ్చాయి. అశోక్ ప్రస్తుతం నాసిక్ సెంట్రల్ జైలులో ఉన్నాడు.

# గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం : బీఆర్ఎస్ నాయకులు




ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ , హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలకు నిదర్శనమని వారు అన్నారు.తెలంగాణ పర్యాటకం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ కార్యాలయంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల గౌరవంపై దాడి చేసినట్టేనని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత కార్యాలయంపై దాడి జరగడం అత్యంత ఆందోళనకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అధికార అహంకారంతో కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోతే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి దాడికి పాల్పడిన వారిని గుర్తించి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి ప్రభుత్వం అండగా నిలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీపై ఎలాంటి అణచివేతలు చేసినా వెనక్కి తగ్గబోమని, ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలపై దాడులు ఆపాలని, తెలంగాణ గౌరవాన్ని కాపాడాలని సూచించారు.

# మేడారంలో బాలుడి అంగ వైకల్యానికి కారుకులెవరు





## - విస్తరణ పనుల నిర్వహణ చేపట్టిన మంత్రులా, కాంట్రాక్టరా

**నేషనలిస్ట్ వాయిస్ ములుగు ప్రతినిధి :**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతరకు కాంగ్రేస్ సర్కార్ 251 కోట్ల నిధులు వెచ్చించింది. అందులో బాగంగా 101 కోట్ల రూపాయలు భక్తుల సౌకర్యార్థం వనదేవతల గద్దెల విస్తరణ పనులకు కెటాయించింది. మహా జాతర నడుస్తుండగానే పనులు కొనసాగాయి అదే క్రమంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. కాంట్రాక్టర్ చేసిన నిర్లక్ష్యపు నిర్మాణానికి గత నేల 25 న నిర్మించిన రాతి స్థంబం విరిగి అక్కడే ఉన్న సిద్ధబోయన రమేష్ పూజారి కుమాడు యువన్ (6) అనే బాలుడి కాలు పై పడింది. చికిత్స నిమిత్తం ములుగు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం వరంగల్ గార్డియన్ ఆసుపత్రి తరలించారు. బాలుడి కాలుకు చికిత్స చేసిన వైద్యులు ఎడమ కాలుకు రక్తప్రసరణ నిలిచి పోవడంతో నుజ్జు నుజ్జైన బాగం వరకు కాలు తొలగించారు. కుడికాలులో ఐరన్ రాడ్ వేశారు. దీంతో ఆ బాలుడు అంగ వైకల్యానికి గురయ్యాడు. ఈ ప్రమాదానికి కారుకులెవరని బాలుడి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మేడారం వనదేవతల విస్తరణ పనుల పై స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క, పౌర సరఫరాల శాఖ మంత్రి పొంగులేటీ శ్రీనివాస రెడ్డిలు అధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించి మరీ వేయ్యేల పాటు చరిత్రలో నిలిచిపోయేలా కట్టడాలు చేపడు తున్నామని అట్టహాసంగా మీడియా సమావేశాలలో తెలిపారు. సదరు కాంట్రాక్టర్ ఆదినారాయణ సైతం అమ్మవారి సన్నిదిలో పనిచేయడం ఓ బాగ్యంగా బావిస్తున్నానని మాటలు పలికి తాను చేసిన నాసిరకం పనులకు బాలుడి జీవితం అంగవైకల్యానికి కారకులయ్యారు.

**బాలుడి ప్రమాదం పై బందువుల ఆరోపణ**

ప్రభుత్వ పనుల నాసిరకం నిర్వహణ వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన పై పూజారి సిద్దబోయిన సురెంధర్ స్పందిస్తూ గద్దెల వద్ద చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం ప్రభుత్వ వైఫల్య మేనని విమర్శించారు. గాయపడిన బాధితునికి ప్రభుత్వం తక్షణమే పూర్తి వైద్య ఖర్చులు భరించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానికులు కూడా ఈ ఘటన పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మేడారం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక స్థలంలో పనులు నిర్లక్ష్యంగా నిర్వహిం చడం భద్రతాపరమైన లోపాలకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల స్పందన కోసం ఎదురు చూస్తున్నామన్నారు. వెంటనే



సంబంధిత శాఖల అధికారులు ఇంకా అధికారికంగా స్పందించలేదు. ప్రమా దానికి గల కారణాల పై విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని మేడారం ప్రజలు కోరుతున్నారు.

# వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు.

**ప్రజా క్రాంతి,గోదావరిఖని :**

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా జనరల్ మేనేజర్ డి .లలిత్ కుమార్ ఆదేశాల మేరకు, రామగుండం ఏరియా హాస్పిటల్ ఏసిఎంఓ డాక్టర్. అంబికా ఆధ్వర్యంలో, ఈ రోజు గోదావరిఖని 2 వ గని వద్ద "వేసవి కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు" గురించి ఆరోగ్య ఆదికారి డాక్టర్. కె. పద్మ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే . పద్మ మాట్లాడుతూ ఎండాకాలంలో వడదెబ్బ తలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ యొక్క ప్రథమ చికిత్స గురించి డాక్టర్ పద్మ వివరించారు. వేసవికాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని, మజ్జిగ నిమ్మరసం ఓఆర్ఎస్ వంటి ద్రవాలు సేవించాలని, ఎండలోకి వెళ్లాల్సి వచ్చినప్పుడు టోపీ లేదా తలపాగా లేదా గొడుగు, ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వేసవి కాలంలో శీతల పానీయాలు, మరియు మద్యం సేవించడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది అని చెప్పారు. తాజా పళ్ళు కూర గాయలు బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలి. ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో శ్రీ షేక్ అల్లావుద్దీన్ గని మేనేజర్, జాన్సన్ అడిషనల్ మేనేజర్, జి. కుమారస్వామి. అధికారులు డి. గణేష్ , పొన్నాల వెంకటయ్య, సనా జలపతి పిట్ సెక్రెటరీ ఇతర అధికారులు సూపర్ వైసర్ లు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.




# తాడిచెర్ల వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రచార కార్యదర్శిగా బూడిద రాజసమ్మయ్య ఏకగ్రీవ ఎన్నిక

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 4.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రం తాడిచెర్ల గ్రామం లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఆలయ కమిటీ ప్రచార కార్యదర్శిగా బూడిద రాజసమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలోని భక్తులు, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో ఈ నియామకం జరిగినట్లు తెలిపారు.

**సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు**

తన ఎన్నికకు సహకరించి అండగా నిలిచిన తాడిచెర్ల గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, సీనియర్ నాయకులు ఆకల శీను కు రాజసమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి మార్గదర్శకత్వంలో ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

**ఆలయ అభివృద్ధే లక్ష్యం**

ఈ సందర్భంగా రాజసమ్మయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు మరియు భక్తులకు రుణపడి ఉంటానన్నారు. ఆలయ కీర్తిని మరింతగా పెంపొం దించడంతో పాటు భక్తులకు అవసర మైన వసతుల కల్పనలో తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**గ్రామస్తుల అభినందనలు**

రాజసమ్మయ్య నియామకం పట్ల గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలి పారు. ఈ నియామకం ఆలయ అభి వృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఎన్ని ఏళ్ళకైనా ఈటలపై అభిమానం తగ్గదు..

## భాను లేడీస్ టైలర్ నిర్వాహకాలు అబేదాబాను.

**జమ్మికుంట, నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 4..**

ఈటల అంటేనే ఒక అభిమానం, ఈటల అంటేనే ఒక గౌరవం ఈటెల అంటే ఒక కుటుంబ పెద్ద లాగ అనిపిస్తుందని నిరూపించింది ఒక మహిళ, హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంధకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రోజున రథోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఇల్లంధకుంట లోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తన పర్యటనలో భాగంగా జమ్మికుంట లోని భాను లేడీస్ టైలర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా లేడీస్ టైలర్ నిర్వాహకరాలు అబేధా భాను, ఈటల రాజేందర్ ను చూసి భావోద్వేగానికి గురై గతంలో నియోజకవర్గంలో ప్రజలకు మీరు చేసిన సేవలు మరువలేనివని మీరంటే ప్రజలకు ఎంతో అభిమానం ఉన్నదని ఈటల రాజేందర్ ను చూస్తే ఒక ఇంటి పెద్దను చూసినంత ఆనందం కలుగుతుందని అబేధా భాను అన్నారు. ఈ సందర్భంగా ఈటెలపై ఉన్న అభిమానంతో తమ స్వహస్తాలతో మిషనరీ ఎంబ్రాయిడింగ్ వర్క్ తో చేసిన ఈటెల రాజేందర్ చిత్రపటాన్ని తన చేతుల మీదుగా ఈటెలకు అందించారు. తన చిత్రపటాన్ని చూసి ఈటల రాజేందర్, మురిసిపోయారు.





# చుట్టుపక్క పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.





## రామ గుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి.

**ప్రజా క్రాంతి, గోదావరిఖని :**

ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న మాదిరిగా చుట్టుపక్క పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలను అభ్యర్థించారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 11 వ డివిజన్ సంజయ్ నగర్ , జ్యోతి నగర్ ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ కారెశీగుల రమ్య , నాయకులు దాసరి విజయ్ తది తరులతో కలసి ఆయన పర్యటించారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సహకరించి చెత్త బయట వేయకపోతే కాలువలన్నీ సాఫీగా ప్రవహించి పూడిక తొలగించడానికి డబ్బులు ఖర్చు చేయవలసిన అవసరం ఉండదని అన్నారు. కాలువల్లో పూడిక తొలగిస్తుంటే పాడై పోయిన కూలర్లు , పరుపులు వంటి భారీ వస్తువులు కూడా బయట పడడం విచారకరమని అన్నారు. కాలువ ప్రవాహానికి ఆటంకం కలిగించే ఈ తరహా వస్తువులు వేసిన వారికి జరిమానా విధించక తప్పదని అన్నారు. గతంలో మాదిరిగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసే ఆర్థిక భారం పడకుండా మునిసిపల్ వాహనాలు , సిబ్బంది సేవలను ఉపయోగిం చుకుంటూ శుభ్రం చేయిస్తున్నామని అన్నారు. ఈ సంధర్భంగా రోడ్ల ప్రక్కన అడ్డంగా పెరిగిన కొమ్మలు , చెట్లు తొలగించారు. పిచ్చి చెట్లు , పొదలు తొలగించి శుభ్రం చేశారు. ఫైవ్ ఇంక్ లైన్ వంతెన వద్ద రైల్వే ట్రాక్ ప్రక్కన కాలువలో చైన్ జి సి బి సహాయంతో పూడిక మొత్తం తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. సంజయ్ నగర్ లో అర్థాంతరంగా నిలిచిపోయిన భవనాన్ని పూర్తి చేసి స్వశక్తి మహిళలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. సంజయ్ నగర్ లోని ప్రభుత్వ పాటశాల కూడా సందర్శించారు. తమ ఇళ్లపైన ప్రమాదకరంగా తీగలు వేలాడుతు న్నాయని పలువురు దృష్టికి తీసుకురాగా చర్య తీసుకోవాలని ట్రాన్స్ కొ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ సేవలు సరిగా అందు తున్నాయా అని ఆరా తీశారు. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా కాలువ కూడా నిర్మిస్తామని అన్నారు. ప్రతి చివరి ఇంటి వరకు మంచి నీళ్లందిస్తామని అన్నారు. కాగా 11 వ డివిజన్ ప్రజలు ఆయనకి సాదరంగా స్వాగతం పలకడంతో పాటు అభిమానంగా ఆయన అభిరుచి మేరకు నోటు పుస్తకాలు అందజేశారు . వృద్దురాలు దాసరి కొమురమ్మ కూడా తన వంతుగా నోట్ పుస్తకం ఇవ్వడంతో మేయర్ ఆమె అభిమానానికి మురిసిపోయారు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా రామగుండం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య కార్పొరేటర్లు వడ్లూరి రవి , దాసరి సాంబమూర్తి , చిదురాల నాగరాజు , డేవిడ్ రాజు నాయకులు గడ్డం శ్రీనివాస్ , చుక్కల శ్రీనివాస్ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి . ఇ .ఇ . అఫ్తాబ్ , ఎ . ఇ అన్వేష్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ జవాన్ అడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్వారీలలో అక్రమాలపై విచారణ జరిపించాలి

**పెద్దపల్లి ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్:**

మండలంలోని బొంపెల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బండ క్వారీలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండారి సునీల్ గౌడ్ అధికారులను కోరారు. శనివారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేయడం వల్ల చుట్టు పక్కల వారు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని సునీల్ వాపోయారు. నిబం ధనల ప్రకారం రాయల్టీ చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతు న్నారని, విచారణ జరిపి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# కృష్ణవేణి లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 4.**

కృష్ణవేణి విద్యా సంస్థల ఆధ్వర్యంలో పన్నూరు లో గల సాయిరాం గార్డెన్స్ లో యూకేజీ మరియు 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పిల్లలు చేసిన సాంస్కృతిక కూచిపూడి నృత్యాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# దివ్యాంగ విద్యార్థులకు సహకారం అందించాలి: శ్రీనివాసరెడ్డి





**తిమ్మాపూర్ మండలం 04(ప్రజా క్రాంతి)**

ఎల్ఎండీ కాలనీలోని మేధో దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల 36వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు సేవ చేయడం గొప్ప ఆత్మసంతృప్తి కలిగిస్తుందని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం కీలకమని తెలిపారు. ప్రస్తుతం 127 మంది విద్యార్థులతో పాఠశాల విజయవంతంగా కొనసాగుతోందని చెప్పారు. విద్యార్థుల కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, థెరపీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో అతిథులు, సిబ్బందిని సన్మానించగా, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# స్థిరమైన ఆదాయం అందించే ఏకైక పంట ఆయిల్ పామ్...

బండి ప్రమోద్ కుమార్.

పాలకుర్తి మండలం లో తొలి పంట కోత ...

రైతుల ఆనందోత్సవం..

ఈ నెల పెరిగిన ఆయిల్ పామ్ గెలల ధర...

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 4. పెద్దపల్లి జిల్లా**




పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండా మరియు ఎలకలపల్లి గ్రామంలో 2022- 23 సంవత్సరంలో పామాయిల్ నాటి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరం పంట కాపు వచ్చిన ఆయిల్ పామ్ పంట గెలలను రైతులు భూక్య బాలు నాయక్ మరియు ఎలకలపల్లి గ్రామంలోని ఓడ్నాల స్వప్న వ్యవసాయ క్షేత్రంలో నేడు మొదటి పంట కోత కోశారు. ఇది పెద్దపల్లి లోని తిరుమల ఆయిల్ కంపెనీ వారి సహకారంతో పాలకుర్తి రైతు సోదరులు కూడా ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ సూచన చేశారు. ఒక ఎకరం వరి సాగు చేసే నీటితో 3-4 ఎకరాల ఆయిల్ పామ్ సాగును చేపట్టవచ్చునీ దీనికి ప్రభుత్వం గరిష్ట రాయితీ కూడా అందిస్తుందని అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి పాలకుర్తి బి. శశిధర్ ,వ్యవసాయ అధికారిబండి ప్రమోద్ కుమార్ , బామ్లు నాయక్ తండా సర్పంచ్ ఇస్లావత్ అఖిల, తిరుమల ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ టి. ప్రశాంత్ మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# జమ్మికుంట పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే...





## కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్..

**జమ్మికుంట, నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 4.**

జాతీయ గణాంక శాఖ 2026 వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా జమ్మికుంట పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్, సర్వే నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా పట్టణంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని

**గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.**

తొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని గుర్రం శ్రీనివాస్ గౌడ్, తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఎంపీ ఎస్ఓ రమేష్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ కుమారస్వామి, మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది ఆర్పీలు శ్రీదేవి, సరిత ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగణనను ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్:**


జిల్లాలో జరుగుతున్న జనగణ న కార్యక్రమాన్ని కచ్చితత్వం తో, సమగ్రంగా పూర్తి చేయాల ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామం, సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి, చిన్నకల్వల గ్రామాలలో జరుగుతున్న జనగణన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించా రు. గ్రామ స్థాయిలో ల్యాండ్ మార్క్‌లు, పాఠశాల లు, దేవాలయాలు, గ్రామ పంచా యతీ కార్యాలయాలు తదితర గుర్తులను బ్లాక్ వారీగా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. హౌ స్ లిస్టింగ్ బ్లాక్‌కు సంబం ధించిన వివరాలు ఖచ్చిత మైన సమాచారంతో సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్లు రాజయ్య, బషిరుద్దీన్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎండాకాలం ముందే తాండూర్‌కు తాగునీటి వరం -- బోర్ల ఏర్పాటు ద్వారా సమస్యకు చెక్


## ప్రజా సమస్యపై స్పందించిన నాయకులు -- ముందస్తు చర్యలకు గ్రామస్థుల ప్రశంసలు

**నేషనలిస్ట్ వాయిస్:తాండూర్**



బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తాండూర్ గ్రామంలో నీటి కొరత సమస్యను నివారించేందుకు కీలక చర్యలు చేపట్టారు. తాండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ ఆధ్వర్యంలో ఇచ్చిన హామీ మేరకు పనులు వేగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ మేదరి వాడ కొత్త గుడిసెల ప్రాంతంలో రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బోర్లు వేయించి మోటర్లు అమర్చారు. ప్రతి సంవత్సరం ఎండాకాలంలో తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ చర్యలు గణనీయమైన ఉపశమనాన్ని కలిగించనున్నాయి. గ్రామంలో నీటి సమస్యను ముందుగానే గుర్తించి పరిష్కారం చూపడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం మంచి పరిణామమని వారు పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల ఆ ప్రాంతంలో నివసిస్తున్న పేద కుటుంబాలకు నిరంతర తాగునీటి సరఫరా అందే అవకాశాలు మెరుగు పడ్డాయి. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల అధికారులు ఎంపిఓ అనిల్, పంచాయతీ కార్యదర్శి దివాకర్, తాండూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్టెం విష్ణు కళ్యాణ్, తాండూర్ మండల్ యూత్ ప్రధాన కార్యదర్శి పురంశెట్టి అరుణ్, నాయకులు కురాళ్ల శంకర్,శివకృష్ణ, నియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ఆర్ టి ఐ పై అవగాహనా సదస్సు



**నేషనలిస్ట్ వాయిస్, మంచిర్యాల :**


హైదరాబాద్ రవీంద్ర భారతి లో తేది 6-4-2026 సోమవారం రోజున ఉదయం 10 గంటలనుండ . సాయంత్రం 5 గంటలవరకు జరుగుతుంది ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణా రాష్ట్ర కో కన్వీనర్ గడప కృష్ణ మరియు జాతీయ సహాయ కార్యదర్శి వంగల వివేకానంద్ ఒక ప్రటనలో తెలిపారు సమాచార హక్కు చట్టం పై భారీ అవగాహనా సదస్సుకు తెలంగాణా సమాచార హక్కుచట్టంకు కమిషనర్లు మరియు రాష్ట్ర మంత్రులు సామాజిక విశ్లేషకులు విచ్చేస్తున్నారు కావున ఆర్ టి ఐ యొక్క విధి విధానాలపట్ల సామాన్య ప్రజల్లో అవగాహనా పెంపోందించడమే ప్రధాన లక్షంగా ప్రభుత్వ యంత్రాంగం నుండి సమాచారం తెలుసుకునేందుకుఒక్క శేక్తివంతమైన ఆయుధం కావున ప్రజలను చైతన్య పరచడమే ఆర్ టి ఐ యొక్క ముఖ్య ఉద్దేశం కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొత్తగా జిల్లాలా వారిగా జాయినింగ్ ఐన సభ్యులకు నియామక పత్రాలు ఐడెంటిటి కార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని సమాచార హక్కు చట్టం సాధన కమీటి వేస్తా మని జాతీయ సభ్యులు డాక్టర్. చంటి ముదిరాజ్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి పాల్గొని ప్రసంగనించనున్నారని ప్రకటనలో తెలిపారు

# చంద్రరథోత్సవంలో పాల్గొన్న ప్రణవ్..

- శ్రీరాముడు కదలాడిన పుణ్యక్షేత్రం ఇల్లందకుంట.
- వైభవంగా శ్రీసీతారామచంద్రస్వాముల పెద్దరథోత్సవం.

**హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 04(నేషనలిస్ట్ వాయిస్):**

శ్రీ రాముడు కదలాడిన పుణ్యక్షేత్రం ఇల్లందకుంట అని ఇల్లందకుంట శ్రీ సీతా రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున ఇల్లందకుంట బ్రహ్మోత్సవాల్లో భాగంగా చంద్ర రథోత్సవంపై స్వామివారు కొలువుదీరిగా ప్రణవ్ దర్శించుకున్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ అంగరంగ వైభవంగా బ్రహ్మోస్తవాలు పాలకవర్గం,అధికారులు నిర్వహించారని వారికి అభినం దనలు తెలిపారు.ఆ శ్రీరాముడి ఆశీస్సులతో హుజూరాబాద్ ప్రాంతం సుభిక్షంగా ఉండాలనీ భగవంతుణ్ణి వేడుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని,డైరెక్టర్లు,ఆలయ చైర్మన్ రామారావు, డైరెక్టర్లు, ఇల్లంద కుంట, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆలయ ఈఓ సుధాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పాలకవర్గం పాల్గొన్నారు.





# పార్క్ సమస్య రీల్స్ చేసే వరకు తెస్తారా అంటూ అధికారులపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం....

కోదాడ అర్బన్ పార్క్ కు యుద్ధ పదికన అభివృద్ధి చర్యలు

అర్బన్ పార్క్ ను పరిశీలించి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు...

పార్క్ నిర్వహణ కు ఇద్దరు కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశం

స్థానికులకు పార్క్ సదుపాయాలు అందుబాటు లోకి తెస్తాం.... చైర్మన్ కుసుమ వెంకట్ రత్నం బాబు

పార్క్ సమస్య రీల్స్ చేసే వరకు తెస్తారా అంటూ అధికారులపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం కోదాడ మున్సిపల్ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో గల అర్బన్ పార్కు ను ఆమె పరిశీలించారు. పార్కులో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులకు ఆదేశించి పనులు పర్యవేక్షించి మాట్లాడారు.పార్క్ నిర్వహణ కు ఇద్దరు కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. గతం లో లక్షల రూపాయలు వ్యయం చేసి ఏర్పాటు చేసిన పార్క్ ఈ దుస్థితి కి చేరడం పై స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. కాగా స్పందించిన చైర్మన్ పార్క్ లో అన్ని సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామనీ ఆదేశించారు. స్థానిక వార్డు ఆఫీసర్ వార్డు పార్క్ పర్య వేక్షణ చేయాలన్నారు. మునిసిపల్ బడ్జెట్ కేటాయించి పిల్లలు ఆటలు ఆడే పరి కరాలు, ఆహ్లాద కర వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ రామినేని ఉదయశ్రీ ప్రసాద్,మున్సిపల్ డిఈ సాయి లక్ష్మి , నాయకులు ఖాజా ఉన్నారు.



# కిశోర బాలికలకు హెచ్ హెచ్ పి వి వ్యాక్సిన్.

**కమాన్ పూర్ ప్రజా క్రాంతి ఏప్రిల్ 4.**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికల హెచ్ పివి వ్యాక్సిన్ ఇచ్చే ప్రక్రియను స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ శనివారం ప్రారంభించారు. కాగా ఈ వ్యాక్సిన్ తో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ కొరకు వేశారు. 14-15 సంవత్సరాల వివిధ పాఠశాలల్లో విద్యను అభ్యసించుచున్న బాలికలకు వ్యాక్సిన్ వేయడం జరిగింది అని డాక్టర్ చందన తెలిపారు. భవిష్యత్తులో మహిళల్లో క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ వేయడం జరుగుతోందని డాక్టర్ చందన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంఈఓ ఇల్లంతుల విజయకుమార్, సి హెచ్ ఓ శ్రీనివాసరెడ్డి ఉప సర్పంచ్ రఫీ సోహెల్, వార్డు సభ్యుడు మెరుగు కుమార్, ఏఎన్ఎం బాలభారతి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారంపేటలో సిసి రోడ్డు పనులు ప్రారంభం..

**కమాన్ పూర్ ( రామగిరి) ప్రజా క్రాంతి ఏప్రిల్ 4.**

రామగిరి మండలంలోని ఆదివారంపేట గ్రామంలో ఆ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మైదం బుచ్చయ్య సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ దుదిల్ల శ్రీను బాబు, అదేవిధంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ సహకారంతో సీసీ రోడ్డు కోసం 10 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. శనివారం మేడగోని మల్లేష్ (వార్డు సభ్యులు) ఇంటి వద్దా.. లక్కాకుల శ్రీనివాస్ ఇంటికి పోయే గల్లీలో మొత్తం 200 మీటర్లు ఈ సీసీ రోడ్డు ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు, శ్రీను బాబుకు, అదేవిధంగా తిరుపతి యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం, మాజీ ఎంపీటీసీ కన్నూరి నర్సింగరావు, మాజీ ఉప సర్పంచ్ అట్టె తిరుపతిరెడ్డి, గ్రామస్తులు ఎలువాక నాగేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# రొంపికుంట గ్రామాన్ని సందర్శించిన వైద్య విద్యార్థులు.

**కమాన్ పూర్ ప్రజా క్రాంతి ఏప్రిల్ 4.**

రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల 2025(మొదటి సంవత్సరం) బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ ఆదేశానుసారము కుటుంబ దత్తత కార్యక్రమం ( ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం) కమాన్పూర్ మండలం లోని రొంపికుంట గ్రామం యందు చేపట్టడం జరిగింది. క్షేత్ర స్థాయి పర్యటనలో బాగంగా ఆరోగ్య ఉప కేంద్రంలోని గ్రామ కుటుంబాలను సందర్శించడం జరిగినది. వైద్యవిద్యార్తలు తాము దత్తత తీసుకున్న కుటుంబాల ను సందర్శించి వారియొక్క ఆరోగ్య సమాచారం మరియు కుటుంబ ఆర్థిక స్తితిగతులు ఇంటి పరిసరాల పరిశుభ్రత గురించిన సమాచారాన్ని సేకరించడం జరిగినది. వేసవిలో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగినది. ఈ సర్వే కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ పర్యవేక్షించారు. వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్.ఇన్చార్జి డాక్టర్ అఖిల్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. డాక్టర్ మహేష్-ఎస్సార్ , డాక్టర్ సుచరిత ట్యూటర్, గ్రేడ్ వన్ ఎం ఎస్ డబ్ల్యూ పి.రవిందర్ మరియు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సబ్సెంటర్ ఏ ఎన్ ఎం, ఆశ కార్యకర్తలు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.






# జనాభా గణనపై తహసీల్దార్ గ్రామాలలో పర్యటన

**కమాన్ పూర్ ప్రజా క్రాంతి ఏప్రిల్ 4.**

రామగిరి మండల తాహసీల్దార్ పర్నాంది. సుమన్ శనివారం పలు గ్రామాలలో పర్యటించారు. జనాభా గణనపై సర్వే నిర్వహించడానికి ఆయన ముందస్తుగా రత్నాపూర్, నాగపల్లి, లద్నాపూర్, గ్రామాలలో పర్యటించారు. ప్రతి గ్రామంలో జనాభా లెక్కలు చేయాలంటే, ముందుగా బ్లాకులు ఏర్పాటు చేస్తారు. సుమారు 700 నుండి 800 జనాభా మధ్య ఒక బ్లాక్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా మండల స్టాటటికల్ ఆఫీసర్ అల్వాల రమ్యతో కలిసి ఆయా గ్రామ పంచాయతీలలో నీ వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె ప్రతిమ పీవీరావు, వనం రామచందర్ రావు,కొండవేన దివ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పంటను ట్రాక్టర్ తో నాశనం చేశారంటూ రైతు ఆవేదన

**ప్రజా క్రాంతి : సూర్యాపేట జిల్లా..**

పట్టణంలోనీ శ్రీరంగాపురశీ గ్రామానికి చెందిన రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి, మల్లు యేసు రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పురుగుల మందు డబ్బాతో ఆందోళనకు దిగారు. శ్రీరంగాపురం గ్రామ శివారులో తాము సాగు చేసుకుంటున్న మూడు ఎకరాల పొలంలో చేతికొచ్చిన పంటను అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్తో తొక్కించారని ఆరోపించారు.ఈ ఘటన లో వెనుక బిక్షమా రెడ్డి ఉన్నాడని పేర్కొంటూ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా పంటను నాశనం చేశాడని బాధిత రైతులు వాపోయారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మరో రెండు రోజుల్లో చేతికోచ్చే పోలాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సొంత భూమి రైతులు పురుగుల మందు డబ్బల తో నిరసన వ్యక్తం చేశారు





# పద్మశాలి ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం..

పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో తరలి రావాలి..

చేనేత ఐకాసా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె గుణసాగర్ నేత..

**జమ్మికుంట, నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 4..**



ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పద్మశాలి మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, అలాగే కరీంనగర్ జిల్లాలో ఎన్నికైన సర్పంచ్లు, ఉప సర్పంచ్లకు ఈనెల ఆదివారం ఉదయం 10 గంటలకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్టీసీ వర్క్షాప్ ఎదుట ఉన్న పద్మశాలి కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా గెలుపొందిన ప్రజాప్రతినిధులను సన్మా నించి అభినందించనున్నారు. పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేనేత ఐకాస ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె గుణసాగర్ కోరారు.ఈ సందర్భంగా గాదె గుణసాగర్ మాట్లాడుతూ, పద్మశాలి సమాజానికి చెందిన ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. సమాజ ఐక్యతతో ముందుకు సాగితే మరిన్ని విజయాలు సాధించగలమని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధుల్లో సేవాభావం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సర్పంచ్ ను సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు

**కమాన్ పూర్ ప్రజా క్రాంతి ఏప్రిల్ 4.**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ను శనివారం పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. నూతనంగా ఇటీవల సర్పంచిగా ఎన్నిక కావడంతో సంఘ సమావేశ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు, కట్టేకోల సంపత్ కుమార్, కోశాధికారి కట్టేకోల మల్లేశ్, బుదారపు రాజు, కట్టేకోల ఓదెలు, తుల రాయమల్లు, కట్టేకోల మహేశ్, గుడ్ల రమేష్, కట్టేకోల శేఖర్, గుడెల్లి కిరణ్, బుదారపు బాపు, బుదారపు చంద్రయ్య, సుంక రాజయ్య మేస్త్రీ, కట్కూరి శంకర్, కట్టేకోల బన్నీ, కొరండ్ల సన్నీ, రెమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు.

**ప్రజా క్రాంతి, గోదావరిఖని :**

స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ 119 జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వై ప్రసాద్ డాక్టర్ రవి సుధా అంబిక రమ్య జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై ప్రసాద్ మాట్లాడుతూ రామ్ భారత స్వాతంత్రోద్యమంలో మరియు దేశ ఉప ప్రధానిగా చేసిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ దేశంలోని ప్రజలకి సామాజిక న్యాయం సమానత్వం అణగారిన వర్గాల అభివృద్ధికై చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై ప్రసాద్ అధ్యాపకులు డాక్టర్ చెరుకు రవి డాక్టర్ సుధా డాక్టర్ అంబిక రమ్య శ్రీ జ్యోతి ఎంబీఏ, ఎం కామ్,ఎంసీఏ విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో బాబు జగ్జీవన్ పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి ఎంబీఏ కి చెందిన జి దయాకర్ ద్వితీయ బహుమతి రూబెన్ తృతీయ బహుమతి జె శ్రీ వర్ష పొందారు.



# ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో కొనసాగుతున్న హరిత యజ్ఞం

**కరీంనగర్ ఏప్రిల్ 04 (ప్రజా క్రాంతి)**

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఉద్యానవనంలో డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో పనిచేయుచున్న అధ్యాపకుల జన్మదినాన్ని పురస్కరించుకొని చెట్లు నాటే కార్యక్రమం కొనసాగుతుంది. గత జనవరి నుంచి మొదలైన పుట్టినరోజు సందర్భంగా చెట్లు కళాశాలకు వితరణగా ఇచ్చే కార్యక్రమం డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మొదలైన ఈ కార్యక్రమం ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకుంటున్న రాజనీతి శాస్త్ర అధ్యాపకులు సతీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తదితర అధ్యాపకుల ఆర్థిక సహకారంతో చెట్లు నాటే కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి రాజయ్య, డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ ఎం సత్య ప్రకాష్, కనపర్తి సుధాకర్, డాక్టర్ ఆర్ రామకృష్ణ, డాక్టర్ పదాల తిరుపతి, డాక్టర్ రాపర్తి శ్రీనివాస్, గుర్రం రాజేందర్, సతీష్ కుమార్, బుంగ తిరుపతి, డాక్టర్ గట్ల కృష్ణారెడ్డి, చరణ్, అనిల్ , సతీష్ ,సదానందం తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్లలో తొలి గృహప్రవేశం

## దంపతులకు ఘన సన్మానం

**నేషనలిస్ట్ వాయిస్:తాండూర్**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తాండూర్ మండలంలోని కాసిపేట గ్రామంలో 24 ఇళ్లు మంజూరయ్యాయి. ఈ క్రమంలో అత్యంత వేగంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసి గ్రామంలోనే మొదటగా గృహప్రవేశం చేసిన సాత విజయ విశ్వనాథం దంపతులను గ్రామ సర్పంచ్ ముదాం వనజ, గోవర్ధన్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి నూతన వస్త్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ దంపతులను అభినందించారు. సర్పంచ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లు పొందిన లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకుని సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

## రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగార గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**నేషనలిస్ట్ వాయిస్, మంచిర్యాల :**

గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగార గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని గోదావరి నది తీరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రావు జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ దేవా దాయ విద్యుత్ రహదారులు భవనాల శాఖల అధికారులు సంబంధిత అధికారులతో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ప్రజా రవాణా వ్యవస్థ పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్ త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ ఏర్పాట్లలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని మహంకాళి కాలనీ నుండి పుష్కర ఘాట్ వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని వెలుతురు పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు భక్తుల సంరక్షణ దిశగా పుష్కర స్నానాల ప్రాంతాలలో ముందస్తు అప్రమత్తత చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కరాల కొరకు ప్రభుత్వం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి పుష్కరాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో స్మశాన వాటిక ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలు కేటాయించి చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ గోదావరి తీరంలో పుష్కర స్నానాలకు రోజుకు 2 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని పార్కింగ్ వాహనాల నియంత్రణ కొరకు అంతర్గత రహదారుల విస్తరణ మున్సిపల్ పరిధిలోని రహదారుల



విస్తరణ మూత్రశాలలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదుల ఏర్పాటు శాశ్వత ప్రాతిపదికన చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఏర్పాట్లలో భాగంగా ఫిబ్రవరి 2027 నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో ఆర్.టి.సి. బస్ డిపో ఏర్పాటులో భాగంగా కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ గర్ల్స్ స్కూల్, కాలేజ్ ప్రథమ వార్షికోత్సవం...

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ.....

**ప్రజా క్రాంతి స్టాఫ్ రిపోర్టర్ సూర్యాపేట జిల్లా**

నగరాలకు దీటుగా విద్యా ప్రమాణాలతో కోదాడలో హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ గర్ల్స్ స్కూల్, కాలేజ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ అన్నారు. శనివారం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన పాఠశాల ప్రథమ వార్షికోత్సవానికి వారు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ వి విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు గత మూడు దశాబ్దాలకు పైగా నైతిక విలువలు,క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చారని అన్నారు. వారి బాటలోనే ముత్తినేని పృథ్వీ రమణరావు సామాజిక దృక్పథంతో ఈ విద్యాసంస్థను స్థాపించి, గ్రామీణ విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. విశ్రాంత అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, భరత రావు లు మాట్లాడుతూ కేవలం చదువే కాకుండా నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థుల్లో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దాని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ




చూపిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ గర్ల్స్ స్కూల్, కాలేజ్ చైర్మన్ ముత్తినేని పృథ్వీ రమణరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ వెంకట్ నారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.......

# మానవతా సేవకు నిదర్శనం చలివేంద్రాలు







## -మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

## -వోపా ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 04:**

వేసవి వేడిమిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మానవతా సేవకు నిదర్శనమని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. వోపా (విశ్వబ్రాహ్మణ ఆఫీసియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ )ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి మండపం ముందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా శనివారం మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో పట్టణ ప్రజలు, బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ఇలాంటి చక్కని కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం కొనసాగాలని, అందుకు తమ వంతు సాయం అందిస్తానని వాగ్దానం చేశారు. అనంతరం వోపా మంథని నియోజకవర్గం అధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ చలివేంద్రం ద్వారా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సుమారు 60 రోజుల పాటు చల్లటి మినరల్ వాటర్ను ఉచితంగా అందించనున్నారు. ఈ వేసవి కాలంలో ప్రజలు చలివేంద్రాన్ని ఉపయోగించుకుని తమ దాహార్తిని తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వోపా ప్రధానకార్యదర్శి ములుకల్ల రాజశేఖర్, కోశాధికారి మియాపురం సదశివ్, ఆర్గనైజషన్ కార్యదర్శి దశరథశీ, సభ్యులు బిబ్బర హరి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోదుంపురం విజయ్, సీనియర్ జర్నలిస్ట్ కోమురోజు చంద్రమోహన్, సంఘం పెద్దలు పూసాల బాలాజీ, వంగల తిరుమలేష్, సిరికొండ నాగన్న,

# అమరావతిపై తీర్మానం శాశ్వతం కాదు

## సకాలంలో పూర్తి చేయకపోతే ఆలోచిస్తాం

### బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**


ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అమరావతి రాజధాని అంశంపై మరోసారి చర్చనీయాంశంగా మారేలా వైసీపీ నేత బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై తీర్మానం చేసినంత మాత్రాన అది శాశ్వతం కాదని, అసలు నిర్మాణం పూర్తి కావడం ద్వారానే రాజధాని స్థిరపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని, ఆ పేరుతో జరిగే అవినీతికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు. అమరావతి మాకు ప్రయారిటీ కాదు. అది మాకు శాసన రాజధాని మాత్రమే. అలాంటప్పుడు మేమెందుకు రూ.లక్షా పదివేల కోట్లు ఖర్చు చేస్తాం? అమరావతి పనులు వేగంగా పూర్తి చేయాలి. సీఎం చంద్రబాబు అమరావతిని జాప్యం చేస్తే మేం ఇంకో ఆలోచన చేస్తాం అని బొత్స అన్నారు.రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, అమరావతి అంశం చుట్టూనే ప్రభుత్వం, మీడియా తిరుగుతోందని బొత్స విమర్శించారు. ప్రజల అసలు సమస్యలను పక్కన పెట్టి ఒకే అంశంపై దృష్టి సారించడం దురదృష్టకరమని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, మామిడి పండ్లలో కూడా కల్తీ జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణం విషయానికి వస్తే, గతంలో టీడీపీ ప్రభుత్వంలో కేవలం 5 శాతం పనులే పూర్తయ్యాయని బొత్స పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటిపోయినా పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు అమరావతిపై ఎంత ఖర్చు చేశారు, ఎంత ఫిజికల్‌గా పనులు జరిగాయి, ఎంత మొత్తాన్ని అడ్వాన్స్‌లుగా ఇచ్చారు అనే వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అమరావతి నిర్మాణ వ్యయం మొదట లక్ష 16 వేల కోట్లుగా అంచనా వేయగా, ఇప్పుడు అది రెండు లక్షల కోట్లకు పెరిగిందని ఆయన చెప్పారు. నిర్మాణ వ్యయాల్లో భారీ పెరుగుదలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎంపీలు,



న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మించిన భవనాలను పూర్తి చేసి ఎందుకు కేటాయింపులు చేయలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ, పార్లమెంట్‌లో అమరావతిపై చూపిన శ్రద్ధను ప్రత్యేక హోదా సాధనపై ఎందుకు చూపలేదని ప్రశ్నించారు బొత్స. ప్రత్యేక హోదా వస్తే ముంబై స్థాయి నగరాలు, అనేక అభివృద్ధి కేంద్రాలు రాష్ట్రంలో ఏర్పడే అవకాశముందని అన్నారు. అమరావతిని ఆపేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేసిన బొత్స, ప్రభుత్వం ముందుగా నిర్మాణ పనులను పూర్తి చేసి తరువాతే ప్రకటనలు చేయాలని సూచించారు. కేవలం పేర్లు పెట్టడం లేదా ప్రకటనలు చేయడం ద్వారా అభివృద్ధి సాధ్యం కాదని విమర్శించారు. మొత్తంగా అమరావతి అంశంలో రాజకీయ విమర్శలు ముదురుతున్న నేపథ్యంలో, బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసే అవకాశముంది.

# మల్ల రాజిరెడ్డి ని కలిసిన ఆరేల్లి కొమురయ్య.

**కమాన్ పూర్ ప్రజా క్రాంతి ఏప్రిల్ 4.**



మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పోల్ట్ బ్యూరో మెంబర్ మల్ల రాజిరెడ్డి ఆరెల్లి కొమరయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పోల్ట్ బ్యూరో మెంబర్ మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ మంథని కి రాగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో కొమురయ్య గౌడ్ గౌడ్ సన్మానించారు. విప్లవ ఉద్యమ స్థితిగతులు, ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవడం జరిగింది.

# లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**కరీంనగర్ ఏప్రిల్ 04 (ప్రజా క్రాంతి)**

అంతర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్ ద్వారా అవసరార్ధులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తూ16 వ డివిజన్ మల్కాపూర్ కార్పొరేటర్ కంతాల జగన్ రెడ్డి అన్నారు రేకుర్తికంటి ఆసుపత్రి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజరాజేశ్వరి కరీంనగర్ ద్వారా 16 వ డివిజన్ మల్కాపూర్ ఎస్సీ కాలనీలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ బొంతల ప్రభాకర్ 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 11 మందికి కంటి శస్త్ర చికిత్స అవసరం కాగా వారికి తొమ్మిదవ తేదీ రోజు రేకుర్తి కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ నిర్వహిస్తారు , ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండ కిషన్ రెడ్డి, సీనియర్ క్లబ్ మెంబర్ రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డి, సంధి మోహన్ రెడ్డి, బొంగోని పరుశురాం, ఎడబోయిన సంజీవరెడ్డి, దువ్వంతుల మునిందర్ రెడ్డి పాల్గొన్నారు.




# ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

## ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

**హైదరాబాద్,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# భారీగా వాహనాల తనిఖీలు.

**కమాన్ పూర్ ప్రజా క్రాంతి ఏప్రిల్ 4.**

కమాన్ పూర్ పోలీసులు శనివారం రోజున భారీగా వాహనాలతానికీలను నిర్వహించారు. కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆదేశాల మేరకు పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ కమాన్ వద్ద వాహనాలతానికి నిర్వహించారు. ఇటీవలే సైన్స్ మ్యాచింగ్ దొంగతనాలు దొంగ నోట్ల ముఠా సంచారం తో ముందస్తుగా వాహనాల తనిఖీలను చేశారు. అలాగే వాహనాల యొక్క ధ్రువీకరణ పత్రాలను డ్రైవింగ్ లైసెన్సులను ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటించాలని పోలీసులు కోరారు. ఈ వాహనాల తనకి లో హెడ్ కానిస్టేబుల్ బాబు, సిబ్బంది మల్లయ్య శ్రీనివాస్ తదితరులున్నారు.



# పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

## అందుకే తనపై సిఐడి విచారణ

### హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

ఇటీవల హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీసు విధులకు భంగం కలిగించడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన కేసులో.. కౌశిక్ రెడ్డి శనివారం సీఐడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. విచారణ అనంతరం ప్రభుత్వం, పోలీసులపై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తనను, తన కుటుంబాన్ని రాజకీయంగా వేధించడానికి ఈ విచారణలు జరుపుతున్నారని ఆరోపించారు. సీఐడీ కార్యాలయం వెలుపల మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ప్రస్తుత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను అనని మాటలు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. పొంగులేటి మైనింగ్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే నాపై ఎథిక్స్ కమిటీ వేశారు. ప్రజల పక్షాన పోరాడటానికి నేను దేనికైనా సిద్ధం. హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కరీంనగర్ జిల్లా చెత్తనంతా తెచ్చి హుజూరాబాద్‌లో వేస్తే ఊరుకోం. ఆ డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదం. ఈ విషయంలో నేను చేస్తున్న పోరాటాన్ని అణచివేయడానికి విచారణ పేరుతో అడ్డుకుంటున్నారు. ఈ నెల 7వ తేదీన హుజూరాబాద్‌లో దీక్షకు కూర్చుంటా. నేను మత మార్పిడిలపై వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా' అని అన్నారు.



# ఒంటిమిట్టలో నేత్రపర్వంగా చక్రస్నానం

**ఒంటిమిట్ట,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.






# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతిస్తే చట్టబద్ధంగా పని చేసుకుంటాం

-తమకు రాజకీయ పార్టీ పెట్టాలనే ఉద్దేశ్యం లేదు

-మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 04:**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతిస్తే చట్టబద్ధంగా పని చేసుకుంటామని మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రులపల్లి గ్రామానికి చెందిన మల్లా రాజిరెడ్డి సుమారు 5 దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, పలుమార్లు అరెస్టు అయ్యి జైలు జీవితం గడిపి కేంద్ర కమిటీ సభ్యునిగా ఎదిగారు.సుధీర్ఘ కాలం అజ్ఞాత జీవితం అనంతరం ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న తీవ్ర ఉద్రికత్తల నేపథ్యంలో ఎట్టకేలకు ఆయన లొంగిపోయారు. ఈ నేపథ్యంలో మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి సుమారు 40 సంవత్సరాల తర్వాత తన స్వంత ప్రాంతానికి వచ్చి మంథని పట్టణంలోని బంధువుల ఇంటిలో తన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను కలుసుకున్నారు.ఈ సందర్భంగా బంధువులు స్నేహితులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు వచ్చి మల్లా రాజిరెడ్డితో మాట్లాడి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా మల్లా రాజిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తమకు రాజకీయ పార్టీ పెట్టాలనే ఉద్దేశ్యం లేదని, ప్రభుత్వం అనుమతిస్తే సామాజిక సేవ చేయాలనే ఆలోచన మాత్రం ఉందన్నారు. మావోయిస్టు పార్టీపై ప్రభుత్వం నిషేధం ఎత్తివేస్తే దాని ద్వారానే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ప్రజలు చైతన్యవంతమై పోరాటాలు నిర్వహించాలన్నారు. చాలాకాలం విప్లవోద్యమంలో పనిచేశానని బంధువులు, స్నేహితులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# కన్నాల జిపిలో దేశీయ పర్యాటక వ్యయం పై సర్వే

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 04:**

మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో శనివారం దేశీయ పర్యాటక వ్యయం పై, ప్రయాణాల సదుపాయాలు, ప్రజలు వెచ్చిస్తున్న మొత్తాల వివరాలు తెలుసుకునే దిశగా జాతీయ గణాంక శాఖ అధికారులు ఇంటింటికి సర్వే నిర్వహించారు. ప్రయాణ గృహ సర్వే తో ప్రజా రవాణా వినియోగంపై దీంతో పూర్తి సమాచారం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ కార్యదర్శి మధుకర్, గ్రామస్తులు పాల్గొన్నారు




# అంగన్వాడీ సెంటర్లను సందర్శించిన 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 04:**

మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో గల అంగన్వాడీ కేంద్రం 1, 2 సెంటర్ ను 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు శనివారం సందర్శించారు. అంగన్వాడీ టీచర్లు ఎరుకల శోభారాణి, గుండేటి శరకరమ్మ ల ఆధ్యర్యంలో అంగన్వాడీ సెంటర్ లో గర్భిణీ, బాలింతలకు, 1-3 సంవత్సరాల పిల్లలకు టి హెచ్ ఆర్ ఫుడ్, కోడిగుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. తక్కువ బరువున్న పిల్లలకు బాలామృతం ప్లస్, పాలు పంపిణీ చేశారు. పిల్లల యొక్క ఎత్తు బరువు చూడడం జరిగింది. అనంతరం 3-6 సంవత్సరాల పిల్లలకు అక్షారాభ్యసం చేయించారు. ఈ కార్యక్రమానికి తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.






# పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం





## షెడ్యూల్ ప్రకారం వంటకాలు

## పెనమలూరు స్కూల్‌ను తనిఖీ చేసిన మంత్రి కొల్లు

**మచిలీపట్నం,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు చాలా సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆకుకూరలు, పప్పు కూరలు ఏ రోజు ఏమి వడ్డించాలో ఓ షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు భోజనంతో పాటు ఒక గుడ్డు కూడా విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతో భోజనం పెట్టి విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకున్నారని విమర్శించారు. పెనమలూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి టీచర్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో లావు బియ్యంతో భోజనం వడ్డించేవారని, ప్రస్తుతం సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నారని మంత్రికి విద్యార్థులు చెప్పారు. ఆ తర్వాత విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా భోజనాలు పెడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్యూర్ఫి÷డ్ మంచి నీరు కూడా అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని కుట్రలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీతో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గతంతో పోలిస్తే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య 100 శాతం పెరిగిందని చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి విద్యార్థులతో భోజనం చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నెలలో ఒక్కసారైనా ప్రజా ప్రతినిధులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు.

# జగన్‌ను చూసి ప్రజలు చీదరించుకుంటున్నారు

## అమరావతికి ఆమోదించాక ఓర్వలేక మావిగన్ అంటూ వ్యాఖ్యలా

## ఇక జగన్ రాజకీయ జీవితం ముగిసినట్లే: భాను ప్రకాశ్

**తిరుపతి,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**


వైసీపీని ఏపీ ప్రజలు చీదరించుకున్నారని.. ఓడిపోయిన తర్వాత రాష్ట్రంపై జగన్ ద్వేషం పెంచుకున్నారని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఉభయసభల్లో అమరావతి బిల్లుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆమోదం తెలిపారని.. దాన్ని ఓర్వలేక జగన్ 'మావిగన్' అని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే రాజధాని అది అమరావతి అని తేల్చిచెప్పారు. మళ్లీ జగన్ అధికారంలోకి వచ్చేది లేదు.. చూసేది లేదన్నారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చేది ఒక కల మాత్రమే అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఒక కామెడీ యాక్టర్‌గా మిగిలిపోయారని.. ఆ వీడియోలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. మాజీ సీఎం అపరిచితుడిగా మారిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఓ విధంగా.. ఓడిపోయిన తర్వాత మరో విధంగా ఉండే వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు గెలుపు ఓటములు సర్వసాధారణమన్నారు. బంగారు పంటలు పండే భూములను రైతులు.. రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. అలాంటి రైతుల కళ్లల్లో కన్నీళ్లు పెట్టించి జైల్లో వేసి జగన్ రాక్షసానందం పొందారని విమర్శించారు. ఏపీని అభివృద్ధి ప్రదేశ్‌గా ఎన్డీఏ కూటమి ముందుకు తీసుకెళ్తోందని భాను ప్రకాశ్ వెల్లడించారు. ప్రజలు 2024లో ఓటు అనే గన్ ఆయుధంతో వైసీపీని పేల్చితే.. 164 సీట్లలో పిట్టలుగా లేచిపోయారని.. కేవలం 11 సీట్లు మాత్రం వచ్చాయని అన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు11 సీట్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రశాంత వాతావరణంలో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ చేష్టలను ఏపీ ప్రజలు చీదరించుకుంటున్నారని భానుప్రకాశ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో వెళుతోందన్నారు. 2019లో వైసీపీ ఏపీని అప్పుల ప్రదేశ్‌గా మార్చిందని భాను ప్రకాశ్ విరుచుకుపడ్డారు. జగన్, వైసీపీకి ఏపీ ప్రజలు విడాకులు ఇచ్చారన్నారు. అమరావతి రైతుల శాపం జగన్‌కు తగిలిందన్నారు. ఏపీలో వైసీపీ ఫ్యాన్ తిరగదని.. కామెడీలతో జగన్ శేష జీవితం పూర్తవుతుందని అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డికి చేతనైతే జగన్ చేతిలో భగవద్గీత పెట్టాలని సవాల్ విసిరారు. ఇంట్లో దేవాలయాల సెట్లు వేసుకుని.. కనీసం తీర్థం కూడా తీసుకోరంటూ జగన్‌పై భాను ప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# 28 జిల్లాలతో కొత్తగా ఎపి మ్యాప్ విడుదల

## అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తిపు

**అమరావతి,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయించకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు. దీంతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వాహణ శాఖ ఈ మ్యాప్‌ను విడుదల చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం.. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో జిల్లాల వారీగా సహాయక చర్యలు చేపట్టడానికి స్పష్టమైన భౌగోళిక సమాచారం ఉండటమే. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సరిహద్దుల విషయంలో ఉన్న సందిగ్ధతను ఈ మ్యాప్ తొలగించనుంది.




# అమరావతి పేరుతో ప్రజలపై భారం

## భారం కాకూడదన్నదే జగన్ ఆలోచన

## చంద్రబాబు పదేపదే అబద్దాలతో మోసం

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

అమరావతిపై ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు పదేపదే చెప్పిన అబద్దాలే చెబుతున్నారని విమర్శించారు. అమరావతి రాజధాని అంశంపై తాడేపల్లిలో సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'వికేంద్రీకరణను మూడు ముక్కలాట అని ఎగతాళి చేశారు. ఇన్నాళ్లు అమరావతికి చట్టబద్ధత లేదా? ఇప్పటికే రాష్ట్రంపై చంద్రబాబు మోయలేని భారం మోపారు. అమరావతిని పూనకం వచ్చినట్లు రీస్టార్ట్ చేశారు. రాజధానిని పేకముక్కలతో పోల్చి వెటకారాలాడారు. ప్రజలపై భారంలేని గ్రోత్ ఇంజిన్ కావాలన్నది జగన్ ప్రతిపాదన. రాజధాని గురించి తొలుత ఆలోచన చేసినప్పుడు ప్రభుత్వ భూమి 30వేల ఎకరాలు ఉండాలన్నారు. సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చేవారికి అందుబాటులో ఉండాలన్నది అప్పుడు ఆయన ఆలోచన. దీనికోసం చేసే ప్రయత్నం ప్రభుత్వం మీద బరువు కాకూడదన్నది జగన్ ఆలోచన. దాన్ని దృష్టిలో పెట్టుకునే 30 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నచోట రాజధాని పెట్టమన్నారు. చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి రాజధాని ప్రాంతంలో దారుణమైన దోపిడీ, అవినీతి జరిగింది' అన్నారు. మా ప్రభుత్వంలో ఆ వ్యవహారాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఏ అవకాశం వచ్చినా దోపిడీ చేయడం అన్నది చంద్రబాబుకు అలవాటు. ఎన్ని విధాల పిండుకుని సంపాదించాలో చంద్రబాబుకు తెలుసు. అవసరంలేని, ఎక్కడాలేని రేట్లు పెట్టి, అందమైన పేర్లతో కాంట్రాక్టులు ఇచ్చి, దోపిడీ చేస్తున్నారు. మోటారు పెట్టి నీటిని తోడినట్టు, ప్రజల సొమ్మును రాజధాని పేరుమీద లాగేస్తున్నారు' అని అన్నారు. ఏపీలో చంద్రబాబు పట్టించుకోని సిటీలు ఎన్నో ఉన్నాయి. పార్లమెంట్ సాక్షిగా రేణుకా చౌదరి కమ్మరావతి అన్నారు. అమరావతిపై కుల ముద్ర వేయబోయారు. రేణుకాచౌదరి వ్యాఖ్యలను టీడీపీ ఎంపీలు ఎందుకు ఖండించలేదు. రేణుకా చౌదరి అన్న మాటలకు నారా లోకేష్ చప్పట్లు కొట్టారు. రాజధాని నిర్మాణ ఖర్చు ప్రజల మీద పడకూడదన్నదే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన. రాజధాని ప్రాంతంలో చంద్రబాబు సొంత ఇల్లు కట్టుకోలేదు. వైఎస్ జగన్ ఇల్లు, పార్టీ కేంద్ర కార్యాలయం ఇక్కడే కట్టుకున్నారు' అని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోపిడీ కోసమే అమరావతిని వాడుకుంటున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'మేము అమరావతిపై కుల ముద్ర వేయలేదు. రూ.2 లక్షల కోట్ల అప్పులతో సాధ్యంకాని అమరా వతిపై... సంబరాలు చేయాలని ఇతర ప్రాంతాలకు చెప్పడం అన్యాయం. అమరావతి సంబరాల పిలుపును ప్రజలు తిరస్కరించారు. అధికారులకు, ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోలేదు. మట్టి, నీళ్లు ఇచ్చి నెత్తిమీద చేయిపెట్టారని ప్రధాని మోదీని చంద్రబాబే అన్నారు. అమరావతికి కులం రంగును పులిమింది చంద్రబాబే. అమరావతిలో అవినీతిని మేం ప్రశ్నిస్తున్నాం. నేలమీద నిలబడి ఆలోచించాలని



జగన్ సలహా ఇచ్చారు. అది చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు. పార్లమెంటు అధికారాలు, చట్టాల తయారీ మీద చంద్రబాబువి అవగాహనలేని మాటలు. ఇన్నాళ్లు ముఖ్యమంత్రిగా ఆయన ఎలా పనిచేశారో కూడా అర్థం కావడంలేదు' అని చెప్పారు. అమరావతి బాండ్లను తన ఘనతగా చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'అప్పట్లో 8 శాతం వడ్డీకి రుణాలు వస్తుంటే, చంద్రబాబు 10.3 శాతం వడ్డీకి తెచ్చారు. దీన్ని కూడా ఘనంగా చెప్పుకోవడానికి సిగ్గుచేటు కాదా? అప్పు భరించేది, చెల్లించాల్సింది ప్రజలే. అమరావతి ప్రజలు కూడా ఈ అప్పులు భారాన్ని మోయాలి. అమరావతి ఇప్పట్లో కాదని చంద్రబాబే చెప్తున్నారు. 2043 అని చెప్తున్నారంటే దాని అర్థం అదే. అప్పటి వరకూ అమరావతి పేరుతో దోపిడీ చేయాలన్నది చంద్రబాబు ఎ÷-లాన్. తన అవినీతిని అందమైన కథల ద్వారా ప్రజలకు కన్వెన్స్ చేయాలనుకుంటున్నారు. తన దోపిడీ, అవినీతి కోసమే అమరావతిని చంద్రబాబుగా రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. ఎన్ని కాంట్రాక్టులు అయితే, అంత డబ్బు సంపాదించవచ్చన్నది చంద్రబాబు ఆలోచన. చంద్రబాబు అబద్దాలకు ఆణిముత్యం. చంద్రబాబు చెప్తున్నదానికీ, జగన్ చెప్తున్నదానికీ మధ్య వ్యత్యాసాన్ని, నిజానిజాలపై ప్రజలు ఆలోచన చేయాలి. జగన్ చెప్పిన దాంట్లో వాస్తవికతను కనిపిస్తుంది. చంద్రబాబు ప్రణాళికతో అసలు రాజధాని వస్తుందా?' అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇచ్చే నగరం, సజీవనగరంగా, అప్పుల భారం లేని విధంగా, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా అమరావతి ఎప్పుడు మారుతుంది? ఈ తరహా నగరం ఇప్పుడు కాదని చంద్రబాబే చెప్తున్నారు. ప్రభుత్వం చేసే అప్పుల ద్వారా రాజధాని కడితే ప్రభుత్వానికి ట్యాక్స్‌లు వస్తాయని అసంబద్ధమైన వాదనలు చేస్తున్నారు. అప్పుల ద్వారా నిర్మాణాలు, పైగా కంపెనీలకు జీఎస్టీ రాయితీలు. రూపాయి ఖర్చు చేసి, 10 పైసలు ఆదాయాన్ని, ఆదాయం అంటారా? అని అన్నారు. ఆ పది పైసలు కూడా కాంట్రాక్టర్లకు రాయితీలకు పోతుంది. అసలు చంద్రబాబు ఏ ఎకనామిక్స్ చదివాడో అర్థం కావడంలేదు. ఇంతచేసి చంద్రబాబు కట్టేది 7 బిల్డింగులు. అమరావతిలో 99 పైసలకు ఎందుకు భూములు ఇవ్వడం లేదు? అమరావతిలో ప్రభుత్వానికి వచ్చే భూములు ఎప్పుడు అమ్ముతారు? హైదరాబాద్‌లో ఉన్నంత రేటు రావడానికి ఎంత సమయం పడుతుంది? చంద్రబాబువి ప్రజలను మోసం చేసే మాటలే' అని అన్నారు.

# సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

## ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది

## తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం

**చెన్నై,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్య తనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్య వాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళ నాడులోని ఏఐఎడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపు నిచ్చారు. ÷–రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను



కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయట పెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోద యోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠ శాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యా యులను నియమించడంలో విఫల మైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్స హించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వా మ్యయుతమైన ఆందోళనలను పక్కన పెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభు త్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా? లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా? అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

## పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక

## క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక

## రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్

**హైదరాబాద్,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శ న్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరం గా ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నిక య్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకు న్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రి క్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సి లర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల పక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్యాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్–సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక పక్రియ నిలిచిపో యింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక పక్రియను సజావుగా కొనసాగి ంచారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా గెలుపొందారు.

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

## చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం

## ఎన్నిక సందర్భంగా జోగురామన్న మౌజ్ అరెస్ట్

**నిర్మల్,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

ఖానాపూర్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపో యారు. మరోవైపు మున్సిపల్ కార్యాల యం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మె ల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరి స్తున్నారని ఆక్షేపించారు.ఇఇలావుంటే ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి , నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జోగు రామన్నను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలా బాద్‌లోని మాజీ మంత్రి ఇంటికి వెళ్లిన పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను తన ఆధీనంలో ఉంచుకొని ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు చేయించి జైలుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగా ల్సిన ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజస్వామికమని మండి పడ్డారు. ఖానాపూర్ నియోజకవర్గ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక బీఆర్ఎస్‌కు అను కూలంగా మారడంతో కుట్రా పూరిత చర్యలకు దిగజారడం శోచనీయమని ఆరోపిం చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నియమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని విమర్శి ంచారు. ప్రజాస్వామ్యంగా జరగాల్సిన ఎన్నికలు పోలీసుల పహారా మధ్య వారికి అనుగుణంగా మార్చుకునే కుతంత్రాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

## మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసా గుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.కేసీఆర్ క్యాంపు కార్యాల యం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహి స్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండ గులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అల సత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.



# ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత

## సంక్షోభంతో హోటల్ పరిశ్రమ కుదేలు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

**పల్నాడు,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళు ,, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు గ్యాస్ సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని విమర్శించారు. కృష్ణా–గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణా–గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మా గ్యాస్–మా హక్కు' నినాదంతో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొదటిగా రాజమండ్రిలో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

## బావిలోకి దూసుకెళ్లిన కారు

## ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి

**ముంబై,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేనకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపా ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

# గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం

## స్తంభాన్ని ఢీకొన్న కారు: ఒకరు మృతి

**పెద్దపల్లి,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగరేణి కార్మికులు ప్రయాణిస్తున్న ఓ కారు అతివేగంతో వచ్చి రాజేశ్ థియేటర్ వద్ద ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. దీంతో కారులోనే వారంతా ఇరుక్కుపోయారు. ఇది గమనించిన స్థానికులు.. కారులోని వారిని బయటకు తీశారు. అనంతరం అంబులెన్స్‌ల్లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా అనుమానిస్తున్నారు.

# మేడారం పూజారి కుమారుడికి పరామర్శ

## ఘటనకు మంత్రులదే బాధ్యతన్న మధుసూధనాచారి

**వరంగల్,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

మేడారం గద్దెల వద్ద గతనెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి , ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. హన్మకొండలో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్‌ను వారు పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ. 10వేలు చేతిలో పెట్టి వెళ్లి ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి, అతడి భవిష్యత్ కోసం కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాధితుడి తల్లిదండ్రులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీరివెంట ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఈసం రామ్మూర్తి, మాజీ మదరి రామయ్య, కేయూ బీఆర్ఎస్వీ నాయకులు కొనుకంటి ప్రశాంత్, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో హత్య

## ప్రమాదంగా చిత్రీకరించే యత్నం

**నాగర్ కర్నూల్,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

పాత కక్షలు ఓ వ్యక్తి ప్రాణాలు తీశాయి. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తిని ప్రత్యర్థులు టిప్పర్‌తో ఢీకొట్టి హతమార్చారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. భూతగాదాల విషయంలో పాత లక్షలుండటంతో మహేష్ అనే వ్యక్తిని కారులో ప్రయాణిస్తుండగా.. ప్రత్యర్థులు టిప్పర్ ఢీ కొట్టారు. అనంతరం ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించారు. భూతగాదాలకు సంబంధించి అడ్డు వస్తున్నాడని మహేశ్‌ను ప్రత్యర్థులు దాడి చేసి చంపినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.


# బిఆర్ నాయుడికి వ్యతిరేకంగా వైసిపి నిరసనలు

## ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణ

**అమరావతి,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నిరసనలు చేపట్టింది. వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నేతలు.. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ నిరసనలు చేపట్టారు. బీఆర్ నాయుడు రాసలీలలు వెలుగులోకి వచ్చినా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోకపోవటంపై వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ బీఆర్ నాయుడిని వెనకేసుకువస్తున్న చంద్రబాబు తీరుపై మండిపడ్డారు. ప్రపంచవ్యాప్త హిందూ భక్తులు, నెటిజన్ల విమర్శలను కూడా చంద్రబాబు పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌సీపీ మండిపడుతోంది. పులివెందులలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో 101 టెంకాయలు కొట్టి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన వ్యవహార శైలితో టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్నాడని ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు.బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించి టీటీడీ పవిత్రతను కాపాడాలని వైఎస్సార్‌సీపీ నాయకుల డిమాండ్ చేశారు. ఈ నిరసన మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నాయి. అనంతపురంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నేతలు ఆందోళన నిర్వహించారు. అనంతపురం నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్లకార్డులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ మండిపడ్డారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలోని వెంటేశ్వరస్వామి వారి ఆలయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించాయి. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మొల్లి అప్పారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు రమణకుమారి, మాజీ మేయర్ హరి వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మాచవరం దాసాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. బీఆర్ నాయుడిని టీటీడీ ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని వైఎస్సార్‌సీపీ నేతలు డిమాండ్ చేశారు. పూజల్లో మాజీ ఎమ్మెల్యే, మల్లాది విష్ణు, వైఎస్సార్‌సీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. బీఆర్ నాయుడిని టీడీడీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు ప్లకార్డులు ప్రదర్శించారు. టీటీడీ పవిత్రతను కాపాడాలంటూ నినాదాలు చేశారు.



# సిరిసపల్లిలో చెత్త ప్లాంట్ అంటే.. అది 'చెత్త నుండి చితి'కి దారితీయడమే...

## హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు ఘాటు విమర్శ...

## 13వ రోజుకు చేరిన డంపింగ్ యార్డ్ వ్యతిరేక దీక్షలు...

**హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 04**

**(ప్రజా క్రాంతి ):**

"హుజురాబాద్ గడ్డపై నిర్మించ తలపెట్టిన వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్.. అది చెత్త నుండి విద్యుత్తును ఇచ్చే కేంద్రం కాదు, ప్రజల పాలిట 'చెత్త నుండి చితి'గా మారబోతోంది" అని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసపల్లి శివారులో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్, విద్యుత్ ప్లాంట్‌ను వ్యతిరేకిస్తూ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన శిబిరంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

**పసిపిల్లల ప్రాణాలతో వ్యాపారమా?**

అభివృద్ధి పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని బలిపెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. వేల టన్నుల విషపూరిత చెత్తను కాల్చడం వల్ల విడుదలయ్యే డయాక్సిన్లు, ఫ్యూరాన్లు వంటి వాయువులతో ఈ ప్రాంతం క్యాన్సర్ గడ్డగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం కార్పొరేట్ వ్యాపార ప్రయోజనాల కోసమే పసిపిల్లల ఊపిరితిత్తులను ఛిద్రం చేసే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని వారు మండిపడ్డారు.

**భూగర్భ జలాలు విషతుల్యం..**

బంగారు పంటలు పండే సిరిసపల్లి ప్రాంతంలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేస్తే వ్యవసాయం నాశనమవుతుందని ఆయన హెచ్చరించారు. చెత్తలోని రసాయనాలు భూమిలోకి ఇంకి బావులు, బోర్లను విషతుల్యం చేస్తాయని అన్నారు. పశువులు కలుషిత నీరు తాగి మృత్యువాత పడే ప్రమాదం ఉందన్నారు. పచ్చని పొలాలను పాడుచేసి, ప్రజల ఉసురు పోసుకునే అభివృద్ధి తమకు వద్దని ఆయన తెగేసి చెప్పారు."మనం ఈరోజు మేల్కోకపోతే, రేపు మన సమాధుల మీద ఈ చెత్త ప్లాంట్లు నిలబడుతుందని అన్నారు .

**పల్లెలేం పాపం చేశాయి?**

పట్టణాల్లోని చెత్తను తెచ్చి పల్లెలపై రుద్దడంపై నిరసన కారులు తీవ్ర వివక్ష వ్యక్తం చేశారు. సిరిసపల్లిని జిల్లాకే ఒక 'చెత్త కుప్ప'గా మార్చాలని చూడటం దుర్మార్గమని, ఈ ప్రాంత ప్రజలంటే పాలకులకు అంత చులకనా అని నిలదీశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా, కులమతాల గోడలు బద్దలు కొట్టి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.ప్లాంట్ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కాయిత రాములు హెచ్చరించారు. ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తే ప్లాంట్ గోడలను బద్దలు కొట్టడానికి కూడా వెనకాడబోమని, ఇది అస్తిత్వ పోరాటమని సభికులు పిడికిలి బిగించి నినదించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బాధితులు, రైతులు,యువత పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, సీనియర్ పాత్రికేయులు కోరం సుధాకర్ రెడ్డి, గడ్డం ధర్మారెడ్డి ,మాక్సుద్,అల్లి నరేందర్, నంబి భరణి కుమార్ ,కేదాసి శ్రీధర్, చిలకమారి సత్యరాజ్, పబ్బ తిరుపతి, పరాంకుశం కిరణ్ కుమార్, మండల యాదగిరి,గోలి నరసింహారెడ్డి, మాడ రవీందర్ రెడ్డి, ముష్క శ్రీనివాస్, ఫహీం, ఎడ్ల కుమార్, కేశబోయిన స్వామి,టేకుల సాగర్ ,పడాల రమేష్, మచ్చిక చందు ,కుడికాల సాయి, నాగవెల్లి రాజు, తాటిపాముల దేవేందర్ ,మంతెన కిరణ్ బాబు,విషదాసు గోపాల రావు, తలకొక్కుల ప్రసాద్ ,సబ్బని వెంకటేష్, శ్రీనివాస్,ఇమ్రాన్, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# డంపింగ్ యార్డ్ పై జేఏసీ ఏర్పాటు చేయండి-ప్రణవ్..

## - సమస్య పరిష్కారానికి మాత్రమే ప్రాధాన్యత ఇద్దాం.

## - రాజకీయాలంటే ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.

**హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 04(నేషనలిస్ట్ వాయిస్):**

హుజూరాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డ్ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని ఈ విషయమై అన్ని వర్గాలు కలిసి జేఏసీగా ఏర్పాటు కావాలని హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సూచించారు.శనివారం ఆయన వేస్ట్ టు ఎనర్జీ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతున్న వేదిక వద్దకు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వేస్ట్ టు ఎనర్జీ యార్డుతో జనాలతో పాటు,వాటి వ్యర్థాల వల్ల పంట పొలాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు.జనావాసాల మధ్య కాకుండా వేరేచోటుకి మార్పిడికి కట్టుబడి ఉన్నామని,కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజలకు వ్యతిరేకమైన పని చేయదని స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లాకు ప్రస్తుతం కలెక్టర్ కొత్తగా వచ్చారని,వారి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లామని,అన్ని పార్టీలతోపాటు అన్ని వర్గాల వారిని కలుపుకుని జేఏసీగా ఏర్పాటు చేసుకుని,సమగ్ర నివేదిక తయారు చేసుకుని ముందుకెళ్లాలని స్పష్టం చేశారు.మంత్రులతో పాటు అవసరమైతే సీఎం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ ప్రాంత బిడ్డగా కట్టుబడి ఉన్నామని,డంపింగ్ యార్డ్ విషయమై జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రులకు ఈ విషయం చెప్పామని వేరే చోటుకు మార్చడానికి కృషి చేస్తానని ప్రణవ్ మరోమారు స్పష్టం చేశారు.రాజకీయ పార్టీల వలలో చిక్కుకోవద్దని, సమస్య పరిష్కారమే ధ్యేయంగా అందరం కలిసి ముందుకు వెళ్దామని నాయకులందరికీ ప్రణవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు.. ట్రయల్ రన్

హైదరాబాద్ నగరవాసులకు ట్రాఫిక్ పోలీసులు కీలక సూచన జారీ చేశారు. జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 5, ఆదివారం రోజున ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు (రెండు గంటల పాటు) కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు.జీహెచ్ఎంసీ చేపట్టిన ఈ నిర్మాణ పనుల వల్ల భవిష్యత్తులో అమలు చేయబోయే శాశ్వత ట్రాఫిక్ మళ్లింపులకు సన్నద్ధమయ్యేందుకే ఈ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయెల్ డెవిస్ తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా ట్రాఫిక్ సరళిని అధ్యయనం చేసి, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఆయన వివరించారు.ట్రయల్ రన్ సమయంలో పలు మార్గాల్లో వాహనాలను మళ్లిస్తారు. పంజాగుట్ట నుంచి మాదాపూర్ వైపు వెళ్లే వాహనాలు రోడ్ నెం. 2, ఇందిరానగర్, రోడ్ నెం. 5, 10 మీదుగా రోడ్ నెం. 45కు చేరుకుని ప్రయాణించాల్సి ఉంటుంది. అదేవిధంగా, మాదాపూర్ రోడ్ నెం. 45 నుంచి పంజాగుట్ట వైపు వచ్చే వాహనాలను జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి కేబీఆర్ పార్క్ ముందుగా వన్-వేలో భాగంగా రోడ్ నెం. 2 వైపు అనుమతిస్తారు. ఈ రెండు గంటల పాటు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించి తమకు సహకరించాలని వాహనదారులను అధికారులు కోరారు.

# సెన్సస్ 2027 నియామకాల్లో సీనియారిటీకి ప్రాధాన్యం ఇవ్వాలి

## తాండూర్ తహసిల్దార్‌కు తపస్ శాఖ వినతిపత్రం -- అధికారుల సానుకూల స్పందన

**నేషనలిస్ట్ వాయిస్:తాండూర్**

సెన్సస్ 2027లో ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల నియామక ప్రక్రియలో ఉపాధ్యాయుల ఎంపిక సీనియారిటీ ప్రకారం జరగాలని కోరుతూ తాండూర్ మండల తహసిల్దార్ గారికి తపస్ తాండూర్ శాఖ పక్షాన వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ గారు వినతిని శ్రద్ధగా ఆలకించి, సమస్యపై సానుకూలంగా స్పందించారు. ఉపాధ్యాయుల సేవా కాలాన్ని పరిగణలోకి తీసుకుని న్యాయమైన నియామకాలు జరగాలని ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి భారతీ అశోక్, మండల బాధ్యులు వరప్రసాద్, తిరుపతి తదితరులు మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# టిటిడి ఛైర్మన్‌గా బిఆర్ నాయుడిని తొలగించాలి

## ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కరుణాకర్‌రెడ్డి, రోజా ప్రత్యేక పూజలు

**తిరుపతి,ఏప్రిల్4(నేషనలిస్ట్ వాయిస్):**



టీటీడీ ఛైర్మన్ నుంచి బీఆర్ నాయుడిని తొలగించాలని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిను తొలగించాలంటూ నిరసన చేపట్టారు. అప్పలాయగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కరుణాకర్‌రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ నాయుడు వచ్చాక అనేక వివాదాలు, అపశ్రుతులు జరిగాయని.. తిరుమల ప్రతిష్టకు భంగం కలిగేలా బీఆర్ నాయుడు వ్యవహరించారన్న భూమన.. బీఆర్ నాయుడిని తొలగించకపోతే మరింత ఉధృతంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఆర్కే రోజా మాట్లాడుతూ.. బీఆర్ నాయుడిని టీటీడీ ఛైర్మన్‌గా కొనసాగించడం చంద్రబాబు చేతగానితనం అంటూ మండిపడ్డారు. లడ్డూ గురించి చంద్రబాబు పచ్చి అబద్దాలు మాట్లాడారని దుయ్యబట్టారు. మహిళను 30 ఏళ్లుగా బీఆర్ నాయుడు చిత్రహింసలకు గురిచేశాడు. సీఎం చంద్రబాబు, నారా లోకేష్ వ్యక్తిగత విషయాలు బీఆర్ నాయుడు బయటపెడతారని భయపడుతున్నారా అని నిలదీసారు.

# ఢిల్లీ చేతిలో ముంబై చెత్తు !

## 6 వికెట్ల తేడాతో ముంబైపై గెలుపు
## వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం





ఢిల్లీ జట్టును సమీర్ రిజ్వి మరోసారి ఆదుకున్నాడు. మొదటి మ్యాచ్‌లో లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 70 పరుగులు చేసి అజయంగా నిలిచి జట్టును గెలిపించిన రిజ్వి.. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 90 (7 ఫోర్లు, 7 సిక్సులు) పరుగులు చేసి జట్టుకు రెండో విజయాన్ని అందించాడు. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఢిల్లీకి 163 పరుగుల టార్గెట్‌ను సెట్ చేసింది. 18.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను ఫినిష్ చేసింది ఢిల్లీ. ఛేజింగ్‌లో ఢిల్లీకి మొదట్లోనే పెద్ద షాక్ తగిలింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (1), నితీష్ రానా (0) తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. దీంతో రిజ్వి, నిస్సంకా 44 (6 ఫోర్లు, 1 సిక్స్) స్కోర్ బోర్డును పరుగులు పెట్టించే బాధ్యతను తమపై వేసుకున్నారు. వీరిద్దరు కలిసి 67 పరుగుల పార్ట్‌నర్‌షిప్ నెలకొల్పారు.నిస్సంకా ఔట్ అయిన తర్వాత.. రిజ్వి మరింత దూకుడుగా ఆడాడు. దీంతో ఓడిపోతుందా అనే సందేహం నుంచి ఈజీగా చేజింగ్ చేసే దిశకు రిజ్వి మ్యాచ్‌ను మలుపుతిప్పేశాడు. ముంబై బౌలర్లలో సాంట్నర్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్ చెరో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ముంబై.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ 51 (3 ఫోర్లు, 2 సిక్సులు), రోహిత్ శర్మ 35 (5 ఫోర్లు, 1 సిక్సు) మినహా మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. యువ పేసర్ ముఖేష్ కుమార్ ఆరంభంలోనే ర్యాన్ రిక్కల్‌టన్ (9), తిలక్ వర్మ (0) వికెట్లను పడగొట్టాడు. ఆ తర్వాత రోహిత్ శర్మతో కలిసి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించే ప్రయత్నం చేశారు. కానీ అక్షర్ పటేల్ వీరిద్దరి పార్ట్‌నర్‌షిప్‌కు బ్రేక్ వేశాడు. రోహిత్‌ను 10వ ఓవర్‌లో పెవిలియన్‌కు పంపాడు. ఈ పిచ్ పై పటిష్టమైన ముంబై ఇండియన్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి కేవలం 162 పరుగులు మాత్రమే చేసింది. ఢిల్లీ బౌలర్లు మొదట్నుంచీ కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ తో బౌలింగ్ చేశారు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ముంబై ఇండియన్స్ బ్యాటర్లు భారీ స్కోరు చేయకుండా అడ్డుకోవడంలో సక్సెస్ అయ్యారు.ముంబై ఇండియన్స్ తరఫున కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీ సాధించాడు. సూర్య 36 బంతుల్లో 51 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లు వచ్చాయి. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 26 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఢిల్లీ జట్టు ఐదుగురు బౌలర్లు వికెట్లు తీశారు. 18 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన దశలో మరో ఓపెనర్ రోహిత్ శర్మకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జత కలిశాడు. వీరిద్దరూ ఆచితూచి ఆడూతు చెత్త బంతులను బౌండరీలకు తరలించారు. వీరిద్దరి మధ్య 53 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. రోహిత్ శర్మ 26 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు చేశాక అక్షర్ పటేల్ బౌలింగ్ లో ఔటయ్యాడు. మరోవైపు సూర్యకుమార్ 36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 51 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లుంగి ఎంగిడి బౌలింగ్ లో వికెట్ల ముందు దొరికిపోయాడు.చివర్లో నమన్ ధీర్ 21 బంతుల్లో 28 పరుగులు చేశాడు. నమన్ ధీర్ సైతం స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోయాడు. మరోవైపు ఆల్ రౌండర్ మిచెల్ సాంట్నర్ 13 బంతుల్లో 18 పరుగులు చేయగా, కార్బిన్ బాష్ 4 బంతుల్లో 11 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. లేకపోతే ముంబై 150 మార్క్ చేరడం కూడా కష్టమయ్యేదే. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముకేష్ కుమార్ 3 ఓవర్లలో 26 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. మిగతా బౌలర్లు లుంగీ ఎన్గిడి, అక్షర్ పటేల్, విపరాజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ పడగొట్టారు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో స్టార్ బ్యాటింగ్ లైనప్ ఉన్నప్పటికీ ముంబై భారీ స్కోరు చేయలేకపోయింది.అనంతరం సూర్యకుమార్ కూడా ఔట్ అవ్వడంతో జట్టు పీకల్లోతు కష్టాల్లోకి వెళ్లింది. ఆఖర్లో నమన్ ధిర్ 28 (2 ఫోర్లు, 1 సిక్స్), సాంట్నర్ (18లి) పరుగులు చేయడంతో జట్టు స్కోర్ 162కి చేరుకుంది. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ 2 వికెట్ల పడగొట్టగా.. అక్షర్ పటేల్, నటరాజన్, విప్రాజ్ నిగమ్, ఎంగిడి చోరో వికెట్ తీసుకున్నారు. 163 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ కేఎల్ రాహుల్(1) మరోసారి నిరాశపర్చగా.. నితీష్ రాణా(0) రనౌటయ్యాడు. 7 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ జట్టును పాతుమ్ నిస్సంకతో కలిసి సమీర్ రిజ్వీ ఆదుకున్నాడు. స్లోగా ఉన్న వికెట్‌పై ఆచితూచి ఆడిన ఈ జోడీ ఆ తర్వాత ఎదురుదాడికి దిగింది.ముఖ్యంగా సమీర్ రిజ్వీ భారీ సిక్సర్లతో ముంబై బ్యాటర్లపై విరుచుకుపడ్డాడు. పాతుమ్ నిస్సంక ఔటైనా.. డేవిడ్ మిల్లర్ సాయంతో సెంచరీ దిశగా సాగాడు. తనదైన విధ్వంసంతో మ్యాచ్‌ను ముంబై నుంచి లాగేసుకున్నాడు. విజయం ముంగిట బోష్ బౌలింగ్‌లో రిజ్వీ ఔటైనా.. స్టబ్స్‌తో కలిసి మిల్లర్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.




# నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా?
# నాగ్స్?ను రివర్స్?లో ప్రశ్నించిన విరాట్

ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో ఏ జట్టైనా అత్యధికంగా నలుగురు ఓవర్సీస్ (ఫారిన్) ప్లేయర్లతోనే బరిలోకి దిగాలి. అంతకంటే ఒక్క ప్లేయర్?ను కూడా మ్యాచ్?లో ఆడేందుకు అనుమతించరు. ఐపీఎల్?లో ఫారిన్ ప్లేయర్ల విషయంలో ఉన్న నిబంధన ఇది. ఈ రూల్ తొలి సీజన్? నుంచే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సీజన్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో ఆడుతోందని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీనిపై బెంగళూరు కమెడియన్ మిస్టర్ నాగ్స్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వివరణ అడిగాడు. కొంతకాలంగా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టీమ్‌ఇండియాకు మ్యాచ్?లు లేని సమయంలో లండన్?కు వెళ్లిపోతున్నాడు. అతడు కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. భార్య అనుష్క శర్మ, పిల్లలతో కలిసి విరాట్ లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతున్న వీడియోలు సైతం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో వస్తుంటాయి. దీంతో విరాట్ ఎక్కువగా సమయం లండన్?లోనే గడుపుతుండడంతో అతడు ఓవర్సీస్ ప్లేయర్ ఆయిపోయాడంటూ ఫ్యాన్స్ ఫన్నీగా మీమ్స్? చేస్తున్నారు. అందుకే ఆర్సీబీ ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో బరిలోకి దిగుతుందంటూ సెటైర్లు పేలుస్తున్నారు. దీని గురించే ఆర్సీబీ ఇన్?సైడర్? షో లో విరాట్?ను నాగ్స్ అడిగాడు. ‘ఆర్సీబీ టీమ్ ఐదుగురు ప్లేయర్లతో ఆడుతుందని నెటిజన్లు అంటున్నారు. వాళ్లు అలా ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు ఏం చెప్పాలనుకుంటున్నారు?’ అని నాగ్స్ అడగ్గా, విరాట్ ఒక్కసారిగా నవ్వేశాడు. ‘నాకు కూడా తెలియదు. అయినా ఈ ప్రశ్న నన్ను ఎందుకు అడుతున్నావ్? అది ఫారిన్ ప్లేయర్లను అడుగు. నేను ఫారిన్ ప్లేయర్? కాదు. నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్?నా?’ అని రివర్స్?లో నాగ్స్?ను విరాట్ అడిగాడు. దీనికి ‘కచ్చితంగా కాదు’ అని అతడు రిప్లై ఇచ్చాడు. ఈ వీడియోను ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనికి ఫన్నీ కామెంట్లు వస్తున్నాయి. ఫ్యామిలీతో లండన్?లోనే ఉంటున్న కారణంగా ఐపీఎల్?లోనూ ఆర్సీబీ మ్యాచ్?ల మధ్య ఎక్కువగా గ్యాప్ వస్తే తనను అక్కడికే పంపించాలని ఫ్రాంచైజీని విరాట్ కోరినట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం స్పెషల్ ఫ్లైట్? ఏర్పాటు చేయాలని విరాట్ అడిగితే, ఫ్రాంచైజీ కూడా ఓకే చెప్పిందని వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ ఫేక్ అని విరాట్ కొట్టిపారేశాడు. అలాంటిదేమీ లేదని అన్నాడు. మిస్టర్ నాగ్ బెంగళురుకు చెందిన? ఒక కమెడియన్. అతని అసలు పేరు? డానిష్ సెయిట్ అలియాస్? డానీ. ఎదుటివారిని నొప్పించకుండా నవ్వించడం నాగ్స్? స్పెషాలిటీ. అతడు కొన్నేళ్లుగా ఐపీఎల్?లో ఆర్సీబీకో ట్రావెల్ చేస్తున్నాడు. ప్రతీ సీజన్?లో ఆర్సీబీ ప్లేయర్లతో ముఖ్యంగా విరాట్? కోహ్లీతో ఇలాంటి ఫన్నీ చిట్ చాట్ నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య మంచి బాండింగ్ ఏర్పడింది. సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్, మీమ్స్?ను ధైర్యంగా విరాట్?ను అడిగేస్తాడు. అందుకే ఇలాంటి ప్రశ్నలు విరాట్?ను అడగాలంటే నాగ్స్?కే సాధ్యమంటూ నెటిజన్లు కమెంట్లు చేస్తున్నారు.




# స్వదేశానికి వెళ్లిన సన్‌రైజర్స్ ఆటగాడు ప్యాట్ కమిన్స్

పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో బరిలోకి దిగేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి లభించలేదు. దీంతో తుది స్కాన్, ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఆయన స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో హైదరాబాద్ జట్టుకు భారీ షాక్ తగలనుంది. కమిన్స్ గైర్హాజరీలో విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో హైదరాబాద్ ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు. తాజా సమాచారం ప్రకారం, ఆస్ట్రేలియాలో జరిగే వైద్య పరీక్షల్లో కమిన్స్ ఫిట్‌గా ఉన్నట్లు తేలితేనే ఆయన తిరిగి భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్ 17 నాటికి ఆయన మళ్ళీ జట్టుతో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ స్కాన్ నివేదికలు ప్రతికూలంగా వస్తే, ఈ సీజన్ మొత్తానికి ఆయన దూరం కావచ్చు. కమిన్స్ లేని పక్షంలో జట్టులో విదేశీ ఆటగాళ్లుగా ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ మలింగ వంటి వారు కీలకం కానున్నారు. పాట్ కమిన్స్ కేవలం అద్భుతమైన బౌలర్ మాత్రమే కాదు, చతురత కలిగిన నాయకుడు కూడా. గత సీజన్‌లో జట్టును ముందుండి నడిపించిన ఆయన అనుభవం ఇప్పుడు సన్‌రైజర్స్‌కు ఎంతో అవసరం. అయితే ఇషాన్ కిషన్ నాయకత్వంలో యువ ఆటగాళ్లు రాణిస్తుండటం జట్టుకు సానుకూల అంశం. రేపు రాజీవ్ గాంధీ స్టేడియంలో లక్నోతో జరిగే మ్యాచ్‌లో హైదరాబాద్ విజయం సాధించి పాయింట్ల పట్టికలో ముందుకు వెళ్లాలని పట్టుదలగా ఉంది.





# ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుందిముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే

ఐపీఎల్‌లో తమ జట్టు ఐదు టైటిల్స్ గెలిచిందని, కొన్ని జట్లు ఇంకా ఒక్క ట్రోఫీ కూడా అందుకోలేదని ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. గత ఐదేళ్లుగా ముంబై టైటిల్ గెలవలేదు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. కొన్ని జట్లు ఒక్క టైటిల్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ తర్వాతి ఐదు సీజన్లలో ఫైనల్ చేరలేకపోయింది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించి 14 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ముంబై ఇండియన్స్.. అదే జోరు కనబర్చాలనే లక్ష్యంతో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో జయవర్ధనే మాట్లాడాడు. ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుందని చెప్పాడు.’పది జట్లతో కూడిన ఐపీఎల్‌లో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. గత ఐదేళ్లలో మేం టైటిల్ గెలవలేకపోయాం. కానీ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచాం. కాబట్టి మేం సరిగ్గా ఆడలేదనే ప్రశ్నే అనవసరం. గత కొన్నేళ్లుగా తమ జట్టు నిలకడగా రాణిస్తోంది. మా ప్రాసెస్‌పై మాకు నమ్మకం ఉంది. ఇక ముందూ భిన్నంగా చేయాల్సిన అవసరం లేదు. ఐదేళ్ల నుంచి మేం టైటిల్ గెలవలేదు. కానీ ఇప్పటికీ ఒక్క టైటిలూ నెగ్గని జట్లూ ఉన్నాయి. కాబట్టి, దాని గురించి మేం ఆందోళన చెందడం లేదు.’అని మహేల జయవర్ధనే స్పష్టం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ(26 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 35) విలువైన పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ తీసారు. అనారోగ్యంతో ఈ మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కాగా.. సూర్యకుమార్ యాదవ్ తాత్కలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఐదేసి సార్లు విజేతగా నిలవగా.. కేకేఆర్ మూడు టైటిల్స్ అందుకుంది. రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ), డెక్కన్ ఛార్జర్స్, గుజరాత్ టైటాన్స్ ఒక్కో టైటిల్ గెలిచాయి.

## ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

### క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు


'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.




# రాముడు, పరశురాముడు..రెండూ రణ్‌బీర్ కపూరే

## ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశు రాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.




# 10న విడుదలవుతున్న డెకాయిట్

## ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం




అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.

## ధురంధర్ -2 నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్

బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. సినిమాలో రెహమాన్ డెకాయిట్ మరణానంతరం వచ్చే ఈ ఎమోషనల్ సాంగ్.. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత శాశ్వత్ సచ్‌దేవ్ అద్భుతమైన సంగీతాన్ని అందించగా.. పంజాబీ పాప్ సింగర్ జాస్మిన్ శాండ్లాస్, ప్రముఖ సూఫీ గాయకుడు సతీందర్ సర్తాజ్ కలిసి ఈ పాటను ఎంతో హృద్యంగా ఆలపించారు. ముఖ్యంగా ఈ పాటలో సతీందర్ సర్తాజ్ పాడిన 'సాను సరియాన్ విసర్ గైయాన్ రహ్వాన్, వే కెహ్డే పాసే జైయే సజ్జనా' అనే పంజాబీ లిరిక్స్ ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ పాట యూట్యూబ్‌లో తాజాగా టాప్ 2 ట్రెండింగ్‌లో ఉంది.




## రామాయణం మూలకథ నుంచి తప్పకోరాదు

### ఆదిపురుష్ తప్పలను రామాయణలో చేయరాదు

ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు అర్థమైపోయిందన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656